





GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 135 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 03 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్







# ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

## క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి



**చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి యువత**

**పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్2(సమయజ్యోతి):**

ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

**42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం ఎంత మంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్**

**హైదరాబాద్,ఆగస్ట్2(సమయజ్యోతి):**



రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

**బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్2(సమయజ్యోతి):**



మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు.

మిగతా 2లో



2లో.

# అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

- రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ
- సన్నబియ్యంతో ఖజానాపై రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారం
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేది లేదు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

**పెద్దపల్లి,ఆగస్ట్2(సమయజ్యోతి):**

మంథని నియోజకవర్గంలో అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను రాష్ట్ర ఐటీ, మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్య ప్రకటనలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి నాంది పలికింది. ప్రతి అర్హ కుటుంబం సకాలంలో సన్న బియ్యం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సన్న బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

**ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి**

**ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు**



**వారణాసి,ఆగస్ట్2(సమయజ్యోతి):**

భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు.



# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

- మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తేలుస్తారు
- కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు

**కొల్లాపూర్,ఆగస్ట్2(సమయజ్యోతి):**

బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్ల వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు.

2లో

# పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది

**దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి**

**సామాజిక న్యాయం కాంగ్రెస్‌తే సాధ్యం**

**దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్**

**రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ**

**75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ**

**మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం**

**కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ,ఆగస్ట్2(సమయజ్యోతి):

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

మొదటిపేజీ తరువాయి

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.ఎన్నికల దుర్వి నియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.



# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్‌ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్‌ఎస్ పార్టీఅని, బీఆర్‌ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమిషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్ధంగా 9వ షేడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడుఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్‌ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

**ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి**

**ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు**

వారణాసి,ఆగస్ట్2(సమయజ్యోతి):





భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూదిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదిరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల సుమారు రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందని తెలిపారు. అయినప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని మంత్రి గుర్తుచేశారు. 'ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత టికెట్లను ఉపయోగించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతీ నెల రూ. 6 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తున్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. మంథని అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు, త్వరలో మంథనిలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు- చెప్పారు. అదనంగా, 10,200 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేసినట్లు- పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం సంక్షేమం, అభివృద్ధి. మంథనిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా కృతనిశ్చయం అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే ఆలోచన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకుల్లో ఏదో మార్పు వస్తుందన్న ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి కూర్చుంటే వాటిపై ప్రతి నెల 7వేల కోట్ల వడ్డి కట్టాల్సి వస్తోందన్నారు. అయినప్పటికీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న ప్రయత్నంలో ఉన్నామన్నారు.ఎంత ఆర్థికభారమైనప్పటికీ ప్రభుత్వం భరించి ప్రజలకు ఒక్కపైసా ఖర్చు లేకుండా రేషన్‌కార్డు ఉన్న కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడిగే వారికి జవాబు చెప్పాల్సిన అవసరం కూడా మీపై ఉన్నదన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వేలాది మందికి రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం అందించే కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏమి కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సన్నబియ్యం అందించాలన్న ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. గతపదేళ్లలో ఒక్కసారి కూడా గ్రూప్ ఒన్ పరీక్షలు నిర్వహించ లేదన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ పరీక్షలు నిర్వహించి దాదాపు 65వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. 200 యూనిట్ల కరెంటు- ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పేద వారికి భారం ఎలా తగ్గించాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని దానికి రాష్ట్రపతి ఆమోదం ఇప్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను కోరుతున్నానన్నారు.

# గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికునికి నివాళులర్పించిన మంత్రి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

శుక్రవారం రోజు సింగరేణి మందమర్రి ఏరియా కేకే 5 గని సెకండ్ షిఫ్టులో రాత్రి సైడ్ వాల్ కూలీ రామకృష్ణాపూర్ కు చెందిన రాసపెల్లి శ్రావణ్ కుమార్ అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. శనివారం ఉదయం రామకృష్ణ ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన కార్మికుడు శ్రావణ్ కుమార్ బౌతిక ఖాయాన్నీ మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించి నివాళులర్పించారు అక్కడినుండి ప్రమాదం జరిగిన కేకే 5 గని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును గనిలోపల రక్షణ ఏర్పాట్ల గురించి కార్మికులను అడిగి తెలుసుకుని సింగరేణి మందమర్రి ఏరియా జిఎం పై ఆగ్రహించారు కార్మికుల రక్షణ తో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగరేణి అధికారులకు తెలియచెప్పారు. సింగరేణి సంస్థకు లాభాలే కాదు సింగరేణి కార్మికులు ప్రాణాలే ముఖ్యంమని తెలిపారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుడు రాసపెల్లి శ్రావణ్ కుమార్ కుటుంబానికి నేను అండగా ఉంటానని భరోసా ఇస్తున్నానని అన్నారు. అలాగే కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటుగా సింగరేణి సంస్థ నుండి అన్ని బెనిఫిట్స్ వచ్చేలా చూస్తానని అన్నారు. ప్రమాదం జరిగిన కేకే 5 గని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును గనిలోపల రక్షణ ఏర్పాట్ల గురించి కార్మికులను అడిగి తెలుసుకోవడం జరిగిందని త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి అధికారులతో కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేపిస్తామని అన్నారు.



# వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 02.**

పెంబి మండలంలోని బావాపూర్, సింగపూర్, రాజుర గ్రామాల్లో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించి పంట రుణాలకు సంబంధించి వివరాలన్నింటిని రైతులకు అర్థమయ్యేలా వివరించారు. ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆకాశవాణి అదిలాబాద్ కేంద్రంలో పులాజీ అమృతవాణి ప్రసారం.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఆధ్యాత్మిక గురువు శ్రీ సిద్దేశ్వర సంస్థానం పాట్నాపూర్ కి చెందిన శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా గారి బోధనలు, మహిమలపై రాసిన ఒక వంద ఎనిమిది దోహేలు కవితల రెండో భాగాన్ని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ఎఫ్ఎం రేడియోలో ఆదివారం సాయంత్రం 6 : 20 నిమిషాలకు "పల్లె పదాలు" కార్యక్రమంలో భాగంగా ప్రసారం చేయనున్నట్లు ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్ర డైరెక్టర్ కేంద్రే రామేశ్వర్ తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త హిందీ ఉపాధ్యాయులు ఆదిలాబాద్ కి చెందిన సుకుమార్ పెట్కులే రాసిన ఈ దోహేలను సంగీతం మాస్టారు మల్లెల కబీర్ దాస్ సంగీతాన్ని అందించగా, తబలా వాదకులుగా కోవ సీతారాం హిందీ పండితులు కురుసంగే ఉద్ధవ్ లు తబలా, తాళాలను అందించారు. అలాగే సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యురాలు శ్రీమతి మనిషా సతీష్ గురుణులే గానం చేయగా దాని భావాన్ని తెలుగులో సుకుమార్ పెట్కులే, మరాఠీలో సతీష్ గుర్నూలే లు వివరించారు. కాగా సద్గురు పులాజి బాబా గారి బోధనలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయని సరళమైన ప్రాంతీయ భాషలో వీటిని రాసి భావాన్ని వివరించి చెప్పడం జరిగిందని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ద్వారా వీని సద్గురు పులాజి బాబా గారి బోధనలను, ఆధ్యాత్మిక జ్ఞాన సంపదను తెలుసుకొని సద్గురువుల మార్గదర్శనలో జీవితాలను పావనం చేసుకోవాలని సుకుమార్ పెట్కులే కోరారు.




# తెర్వి కార్యక్రమానికి హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 02 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలంలోని సక్రియనాయక్ తాండ గ్రామానికి చెందిన జాధవ్ షీలా బాబు తెర్వి కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరై షీలా బాబు చిత్రపటానికి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్ పాదయాత్రకు తరలిన కార్యకర్తలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

టిపిసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆలూర్ పట్టణ కేంద్రంలో పాదయాత్ర సందర్భంగా బాల్కొండ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాదయాత్రకు తరలి వెళ్లారు.



# ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు
## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళిక ప్రకారం లక్ష్యసాధనకు కృషి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 2025- 26లో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు అవగాహన సమావేశాన్ని రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశాన్ని ఏవో, ఏఈఓలకు శనివారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేసేందుకు ప్రీ యూనిక్యూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేటాయించిందని తెలిపారు. ఆయిల్ పామ్ నర్సరీని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల వద్ద రెండు ఎకరాల్లో ఏడాది వయసు ఉన్న మొక్కలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఎంత టార్గెట్ ఇచ్చారు? ఎంత పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ ఎక్కడ ఉంది? దానిలో ఎన్ని మొక్కలు? ఏ విత్తనం వాడుతున్నారని మొక్కలు సరఫరా చేసే కంపెనీ బాధ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఆయిల్ పామ్ సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జనరల్ కేటగిరీ రైతులకు 80 శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని తెలిపారు. జిల్లాలో 772 మంది రైతులు 2280 ఎకరాల్లో సాగు చేస్తున్నారని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రెండు వేల ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో ఆయిల్ పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. అధికారులు నిర్ణయించిన లక్ష్యం తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి వారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, నిర్ణయించిన లక్ష్యం ఎంత వరకు పూర్తి చేశారో ఆరా తీయాలని అధికారులను, అసైన్డ్ భూముల సాగు చేస్తున్న రైతుల పై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు పెంచేలా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డిడి శేఖర్, జిల్లా ఉద్యానవన అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో రక్షాబంధన్ వారోత్సవాలు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 02.**

నిర్మల్ జిల్లాలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు రక్షాబంధన్ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు శశికాంత్ పేర్కొన్నారు. వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను నిర్మల్ ప్రెస్ క్లబ్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సుమారు లక్ష కరపత్రాలను పంపిణీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ, కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలన్నారు. నేటి సమాజంలో యువత చెడుదారిలో నడుస్తున్న తరుణంలో వారిలో మార్పు తీసుకువచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన శేట్ పల్లి అరుణ్ శర్మను ఆయన అభినందించారు. ఈ నిర్మల్ ప్రెస్ క్లబ్ కార్యక్రమం లో సాదం ఆనంద్, కత్రోజ్ అశోక్ చారి, తదితరులు ఉన్నారు.




# ఆదిత్య నగర్ లో డెంగ్యూ కేసు, మెడికల్ క్యాంపు ఏర్పాటు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

అంకోలి ఆసుపత్రి పరిధిలో రాంనగర్ సెంటర్ లోని ఆదిత్య నగర్ లో నిన్న డెంగ్యూ కేసు వచ్చినందుకు ఈరోజు స్ప్రే చేపించడం జరిగింది ఇంటి లోపల పైరిత్రిన్ స్ప్రే చేసి ఇంటిబయట టెమిపాస్ పిచ్చుకారి చేపించి బాబు యొక్క ఆరోగ్య స్థితిని అడిగి తెల్సుకున్నాము,ఇంటి చుట్టుపక్కల 20ఇండ్లలో స్ప్రే చేపించడం జరిగింది,వైద్య శిభిరంలో చిరు వ్యాధులతో వచ్చినవారికి మందుగోళీలుఏ ఎన్ ఎం శ్రీవాణి ఇచ్చినారు,ఆశా కార్యకర్త మరియమ్మ ప్రతి ఇంటింటికి వెల్లి జనాలను పిలిచినారు, స్ప్రే వర్కర్స్ ప్రతిఇంటిటిలోని పూల కుండీలలో,డ్రమ్ముల్లోని నిల్వ నీటిని బయట పారపోయడమైనది ఆరోగ్య సూచనలు సలహాలు ఇచ్చినాము, ఇట్టి కార్యక్రమములో అంకోలి సూపర్ వైజార్స్ ఆడే సురేష్,బొమ్మెత సుభాష్, ఏ ఎన్ ఎం శ్రీవాణి, ఎం ఎల్ హెచ్ పీ ఆశా మరియమ్మ స్ప్రే టీం సభ్యులు పరుశరామ్, రాజు, కాలానివాసులు పాల్గొన్నట్టు డాక్టర్ సర్ఫరాజ్ ఒక ప్రకటనలో తెలిపినారు



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# ఎదురుదాడితో... అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది.ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొన్నెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# ఈ సృష్టిలో విలువైనది స్నేహం మాత్రమే




సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

చిరునవ్వులు చిందించే స్నేహా బంధం జ్ఞాపకాలతో నిండిన అనుబంధం కష్ట సుఖాలలో తోడుండే స్నేహం అదే నిజమయిన స్నేహ బంధం
స్నేహం ఒక విలువైన బహుమానం అది పొందిన వారికి మాత్రమే తెలుస్తుంది
ఈ జిందగీలో ఆస్తులు లేని వాడు పేద వాడు కాదు ఫ్రెండ్స్ లేని వాడు పేద వాడు ప్రాణానికి ప్రాణం అయ్యి ఉండి ప్రాణం తీసే ప్రేమ కన్నా మన కోసం ప్రాణ మిచ్చే స్నేహ బంధం ఎంతో మిన్న నేను నీ ప్రాణ స్నేహితుడు కాక పోవచ్చు కానీ నా ప్రాణం ఉన్నంత వరకు నీకు మంచి నేస్త మయి ఉంటాను ఇలా స్నేహితుల గూర్చి వేలాది పాటలు కవితలు గొప్ప వ్యక్తులు రాశారు
అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంను ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. ఈ రోజున మిత్రులు తమ స్నేహితులపై ఉన్న తమ ప్రేమను వ్యక్తపరచి తమ స్నేహితులతో గడుపుతారు. ఈ సందర్భంగా పువ్వులు, కార్డులు, మణికట్టు బ్యాండ్లు వంటి ఫ్రెండ్షిప్ డే బహుమతులు ఇచ్చిపుచ్చు కుంటారు, అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం స్నేహానికి చిహ్నంగా స్నేహితునికి ఫ్రెండ్‌షిప్ బ్యాండులు కడతారు 1935లో యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ ఆగస్టు మొదటి ఆదివారాన్ని జాతీయ స్నేహితుల రోజుగా ప్రకటించింది. అప్పటి నుండి జాతీయ స్నేహితుల దినోత్సవం ప్రతీ ఏటా వేడుకగా మారింది. ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర దేశాలు స్నేహితులకు ఒక రోజు అంకితమిచ్చే సంప్రదాయాన్ని స్వీకరించాయి. 1997 లో యునైటెడ్ నేషన్స్ "స్నేహం" యొక్క ప్రపంచ అంబాసిడర్ "విన్నీ ది పూః". నేడు స్నేహితుల దినోత్సవాన్నిఅనేక దేశాలు ఉత్సాహవంతంగా జరుపు కుంటున్నాయి.అమెరికాలో ప్రపంచ ఫ్రెండ్షిప్ డే మసాచుసెట్స్, ఓహియో,, అప్పుడప్పుడు న్యూ హాంప్షైర్ యొక్క పాకెట్స్ యునైటెడ్ స్టేట్స్ లో జూన్ 30 న ఒక జరుపుకుంటారు.
అర్జెంటీనా
అర్జెంటీనా లో, ఫ్రెండ్షిప్ స్నేహపూర్వక సప్రస్తుత, పురాతన స్నేహితులను పలకరించ టానికి మన్నించడం జరుగుతుంది. బ్రెజిల్ స్నేహితుల దేను ఏప్రిల్ 18 న జరుపు కుంటారు. పరాగ్వేపరాగ్వేలో జూలై 30 న జరుపుతారు2009 నుంచి, పెరూలో జూలై .22 న జరుపుతారు నిజమైన స్నేహం గుర్తించి వాలెంటైన్స్ డే నుండి సంబరం భేదం ఉంది ఒక్కో దేశం లో ఒక్కో రకంగా జరుపుకుంటారు ఈ రోజుల్లో స్నేహం ముసుగులో మోసాలు చేస్తున్నారు స్నేహం చేసి వారిని హత హత మార్చడం దా ం ణా ల కం పాల్పడుతూ వున్నారు కుల మతాలకు అతీతంగా స్నేహం ఉండాలి మన బాధలు వినడానికి ఒక్క మిత్రుడు ఉన్నా ఫర్వాలేదు స్నేహానికి కొత్త అర్థం చెపుదాం స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అని చాటుదాం ఈ రోజు అయినా చిన్న నాటి నుండి ఇప్పటి వరకు ఉన్న ఫ్రెండ్స్ ను పలకరిద్దాం వారితో చిన్న నాటి కబుర్లు చెప్పుదాం

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్

భూపాల్ పల్లి జిల్లా

ఆగస్ట్ 3 న అంతర్జాతీయ స్నేహితుల దినం

సందర్భంగా

# విద్యార్థి దశ కీలకం : యూబీ మేనేజర్ గణేష్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

విద్యార్థి దశ కీలక మైందని యూనియన్ బ్యాంకు మేనేజర్ గణేష్ పేర్కొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రూఫ్ లెవల్ ఎన్నికలను నిర్వహించిన సందర్భంగా అయన మాట్లాడారు. చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి, భావితరాలకు ఉపయోగ పడేలా ఎదగాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల జోనాల్ మేనేజర్ సపంత్ కుమార్, డైరెక్టర్ ఆకుల లక్సమాన్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, సూపర్ వైజర్ రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# క్రీడా విజేతలకు బహుమతులు అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

హైదారాబాదు జింఖానా గ్రౌండ్లో తెలంగాణ మైనారిటీ గురుకులాల క్రీడలు, గేమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గత జాతీయ స్థాయి క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న బాల్కొండ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎస్కే మశరత్ కు తెలంగాణ రాష్ట్ర మైనారిటి సెక్రటరి బి.షఫీ ఉల్లా బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి సౌజన్య పాల్గొన్నారని ప్రిన్సిపల్ జి. చందన తెలిపారు.




# రైతులు పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించాలి.. దిగుబడులు సాధించాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్



కమ్మర్పల్లి పసుపు పరిశోధన కేంద్రాన్ని పసుపు రైతులు తరచుగా సందర్శించి, శాస్త్రవేత్తగా పరిశోధన ఫలితాలు, సూచనలకు మేరకు అధిక దిగుబడులు సాధించాలని రైతు నాయకులు కోటపాటి నరసింహా నాయుడు పేర్కొన్నారు. ఆయన, కమ్మర్పల్లి మండలం కేంద్రంలోని పసుపు పంట పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడారు. ఈ పరిశోధన కేంద్రం ఉత్తర తెలంగాణ రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని 2007 లో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిజామాబాద్, కరీంనగర్ రైతులతో ధర్నా నిర్వహించిన అనంతరం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శరత్ పవర్ ను కలిసి వేడుకోగా, ఆయన వెంటనే స్పందించి అప్పటి హైదరాబాదు ఎం.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చైన్సలర్ తో మాట్లాడి పసుపు పరిశోధనా కేంద్రం మంజూరు చేయాల్సిందిగా ఆదేశించగా, అనంతరం కమ్మర్పల్లిలో 36 ఎకరాలలో పసుపు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయబడిందన్నారు. ఇది కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీ కల్చర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తుంది. దాదాపు 350 ఎకరాల పసుపు రకాలు పండిస్తూ రైతులకు ప్రయోజనకరమైన రీతిలో అధిక కర్కు మెన్ రకాలను సాగు చేస్తున్నారు. పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బోర్లకుంట మహేందర్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ లు కోటపాటికి సాగు పద్ధతులను పరిశోధన ఫలితాలను వివరించారు. ఈ యేడు వందలాది రైతులకు అధిక కర్కు మెన్, అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను పంపిణీ చేసినట్లుగా వివరించారు. తాము పోరాడి సాధించుకున్న పరిశోధనా కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తున్నదని, అక్కడి శాస్త్రవేత్తలను, ఇతర సిబ్బందిని కోటపాటి అభినందించారు. ఈ సందర్భంగా కొక్కుల విద్యాసాగర్, రుక్మాజి పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వనపర్తి మండలం వనపర్తి జిల్లా.**



జాతీయ జెండా రూపకర్త పింగళి పింగళి వెంకయ్య కు భారతరత్న ఇవ్వాలి . శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో భారత స్వాతంత్ర సమరయోధుడు భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతిని మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మహానియులస్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య, స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త. అతను 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించాడు. వజ్రపు తల్లి రాయి అనే గ్రంథాన్ని రాశాడు ప్రపంచ దేశాల జెండాల కంటే ఎంతో అద్భుతంగా జెండాను తయారు చేసిన పింగళి వెంకయ్య తెలుగువాడు కావడం గర్వించదగ్గ విషయం దానితో పాటుగా జాతీయ జెండా కు పురుడు పోసుకున్న ది ఆంధ్ర ప్రాంతం కావడం ప్రతి ఒక్క తెలుగు వాడు గర్వించదగ్గ విషయమని అన్నారు. సంస్కృతం, ఇంగ్లీషు ,తమిళ్ ,జపాన్ భాష నేర్చుకొని భాషలపై పట్టు సాధించాడు సైన్యంలో చేరి దక్షిణాఫ్రికాలోని రెండవ బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు రైల్వే ఉద్యోగం చేశాడు బందర్ లో అధ్యాపకులుగా పనిచేశారు రైల్వే గార్డ్ ఉద్యోగం చేశాడు.మహాత్మాగాంధీ పిలుపునందుకుని 1906 నుండి 1922 వరకు భారత స్వాతంత్ర్య ఉద్యమం వందేమాతర ఉద్యమం హోంరూల్ ఉద్యమం ఆంధ్రోద్యమం జాతీయోద్యమంలో పాల్గొన్నారు. 1906 నుండి 1921 వరకు జాతీయ జెండాను రూపొందించాలని మహాత్మా గాంధీ సూచన మేరకు వెంకయ్య జాతీయ జెండాను తయారు చేయాలనుకున్నాడు వెంకయ్య కాషాయపు రంగును గాంధీజీ ఆకుపచ్చ రంగును తీసుకొని ఆ రెండు రంగులతో జెండాను తయారు చేశారు మధ్యలో రాట్నం గుర్తు వేసి జెండాను తయారు చేశారు మరి కొంత కాలం తరువాత జెండాను సవరించి కాషాయపు త్యాగానికి, తెలుపు రంగు శాంతికి ,ఆకుపచ్చ రంగు సౌఖ్యానికి గుర్తుగా మూడు రంగుల జెండాను చేశారు. ఆర్య సమాజ ఉద్యమకారుడు లాల్ హన్స్ రాజు ధర్మచక్రం మధ్యలో ఉండాలని తీసుకొని ,జెండాను తయారుచేసేందుకు 30 దేశాల పతాకాలను వెంకయ్య సేకరించి పరిశోధించి జెండాను అజెండాను చేసి మువ్వన్నెల జెండాను రెండు మూడు విభాగాలతో తయారుచేసి జెండా వెంకయ్య గా మారిపోయారు. జాతీయోద్యమ కాలంలో మునగాల పరగణా నెల నుండి జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు పత్తి చేనులో పరిశోధన జెసి నడిగూడెం లో వ్యవసాయ క్షేత్రం లో కంబోడియా మేలు రకంపత్తిని సృష్టించడం వలన పత్తి వెంకయ్య గా మారాడు.జియాలజీ లో పట్టభద్రుడైన వెంకయ్య ఆంధ్ర ప్రదేశ్ భూగర్భ తవ్వకాలలో రికార్డు సృష్టించడం వల్ల డైమండ్ వెంకయ్య గా పేరు వచ్చింది నవరత్నాల మీద అధ్యయనం చేసినాడు వజ్రకరూరు వజ్రాల ను అధ్యయనం చేసిన ప్రపంచానికి అనేక పరిశోధనలు చేసి కేంద్ర ప్రభుత్వ సలహాదారుగా పనిచేశారు. జపాన్ భాషను అనర్గళంగా అద్భుతంగా మాట్లాడిన జపాన్ వెంకయ్య గా మారిపోయాడు . ప్రపంచ దేశాలలో ఉన్న అనేక జండాల కంటే భారత జెండా చాలా గౌరవాన్ని హుందాతనాన్ని జాతి సమైక్యతను కుల మత వర్గ ప్రాంత భాష భేదాలతో లేకుండా అందరికీ సమాన స్థాయిలో ఉన్న ఏకైక జెండా జాతీయ జెండా జాతీయ జెండా ని ప్రతి వ్యక్తి గౌరవిస్తున్నారు ప్రతి వ్యక్తి గౌరవిస్తూనే ఉంటారు. ఈ గౌరవం అంతా పింగళి వెంకయ్యదే. భారత ప్రభుత్వం ఇప్పటికైనా పింగళి వెంకయ్య కి భారతరత్న అవార్డును ఇవ్వాలని వారి కుటుంబాన్ని అన్ని రకాల ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోకవి పండితుడు భూరోజు గిరిరాజాచారికవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మజిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు బాలేమియనాయకులు చింతకుంటకురుమయ్యవిశ్రాంతఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు శెట్టిప్రముఖ న్యాయవాది ఉత్తరయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజాపాలన అందించడానికి పాదయాత్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడంలో తెలంగాణ దేశంలోనే ఒక నమూనా అని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు నుండి ఆర్మూర్ పట్టణం వరకు శనివారము జరిగిన పాదయాత్రలో మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క లతో కలిసి ఆయన, పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. 4 వేల కి.మీ పైగా పాదయాత్ర ద్వారా దేశ ప్రజల మనసులను అర్థం చేసుకున్న రాహుల్ గాంధీని అనుసరించడం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకోవాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజా పాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర చేపట్టినట్లుగా తెలిపారు.



# దేవాలయాలకు దీపారాధన కోసం160 లీటర్ల నూనె.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణానికి చెందిన పట్టు చీరల వ్యాపారి గంజి జ్యోతి, గంజి శంకర్ ల కుమారుడు గంజి భరత్ చంద్ర జన్మదినం సందర్భంగా అమరచింత పట్టణంలోని 1.శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, 2.భక్త మార్కండేయ దేవాలయం,3.జి. పి రోడ్డు శివాలయం, 4.శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, 5.కాళికా దేవాలయం,6. శ్రీకృష్ణ నగర్ శివాలయం, 7.చౌడేశ్వరి దేవాలయం,8. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, 9.సాయిబాబా దేవాలయలాలో పూజలు నిర్వహించి 160 లీటర్ల నూనెను దీపారాధన కోసం వితరణ చేశారు.



# ఇంటింటికి రెండు మొక్కలను పంపిణి చేసిన గ్రామ కార్యదర్శి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల పరిధి పామిరెడ్డి పల్లి పంచాయతీ కార్యదర్శి షర్ఫుద్దీన్ శనివారం తన వాహనం పై మొక్కలు పెట్టుకొని ఇంటింటికి రెండు మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఇంటి ముందర రెండు చెట్లను నాటుకొని వాటిని సంరక్షించుకోవాలని ఆదేశించారని అన్నారు. చెట్లను పెంచడం వల్ల గ్రామం లో చక్కటి అహ్లాద కరమైన వాతావరణాన్ని పొందవచ్చని అన్నారు. చెట్లను సంరక్షించుకుందాం భావితరాలను కాపాడుకుందామని అన్నారు. వీరి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది మేడపల్లి శ్రీను మొగిలన్న తదితరులు పాల్గొన్నారు.



# 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేద్దాం.

## తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ యుపిఎఫ్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వనపర్తి మండలం, జిల్లా.**



తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ విజయేంద్ర సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానంలో కామారెడ్డి డిక్లరేషన్లు వాగ్దానం చేయడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు అయిన కాలయాపన చేస్తూ బిసి డిక్లరేషన్ ప్రకటించకపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ ఎన్నికల్లో ప్రకటించిన హామీని వెంటనే అమలు పరచాలని బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తూ బీసీ సమాజాన్ని చైతన్యపరిచారు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా రైల్ రోకో నిర్వహిస్తామని ప్రకటించడంతో తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పొందడం జరిగింది. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ కి పంపడం గవర్నర్ న్యాయ సలహాలు తీసుకుంటామని బీసీ ఆర్డినెన్స్ పతులను రాష్ట్రపతి కార్యాలయానికి పంపడం తో వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్ష తేదీ 4, 5, 6, 7 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ నిరాహార దీక్షను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. వనపర్తి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని దీక్షకు సంఘీభావం ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు కే.అనిషా, శ్రీనివాసులు సాగర్, తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా, వెంకటేష్, విజయ్ ముదిరాజ్, సర్దార్ బేగ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తల అరెస్టు సమంజసం కాదు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి, నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా పోలీసు బలగాలను మోహరింపజేసి, ప్రజా సమస్యలను ఎత్తిచూపే ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడం, కాంగ్రెస్ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఈ అరెస్టులు సమంజసం కాదని అన్నారు.



# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారము మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు.



# యువతను క్రీడల వైపు మళ్ళిస్తున్నాం

## అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేయత్నం

## మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్2(సమయజ్యోతి):

యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు.ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, ÷ూఆ÷ వైస్ ఛైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

## కెటిఆర్ పరువునష్టం కేసులో

## క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్2(సమయజ్యోతి):

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరపున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.



# పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

## ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే

## ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు

## కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ఆగస్ట్2(సమయజ్యోతి):

పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు-లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ



పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలో కూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

# అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

## పదిలక్షల పరిహారం కూడా ఎల్లించాలని ఆదేశం

## ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

బెంగళూరు,ఆగస్ట్2(సమయజ్యోతి):

ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు-రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కిలేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# పింగళి వెంకయ్యకు బాబు, జగన్ నివాళి

అమరావతి,ఆగస్ట్2(సమయజ్యోతి):

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు నివాళి అర్పించారు. ఆజన్మాంతం భరతమాత సేవలో తరించిన మహనీయుడు అని కొనియాడారు. జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య మనకు గుర్తుంటారని తెలిపారు. ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తివర్ణ పతాకాన్ని అందించారని పేర్కొన్నారు.పింగళి వెంకయ్యకు మంత్రి నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఆయన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరు గడించారని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పింగళి వెంకయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని లోకేశ్ అన్నారు. ఇకపోతే మాజీ సిఎం జగన్ కూడా పింగళికి నివాళి అర్పించారు. ఆయన గొప్ప దేశభక్తుడని అన్నారు. ఆయన మన తెలుగువాడు కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు.

# శ్రీశైలం వద్ద తగ్గుతున్న వరద ప్రవాహం

నంద్యాల,ఆగస్ట్2(సమయజ్యోతి):

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. మరోవైపు సాగర్ వద్ద కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. శ్రీశైలం వద్ద నీరు తగ్గడంతో ఒక గేటు మూసివేసి.. ఏడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 2,74,254 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి ఔట్ ఎ÷-లో 2,73,632 క్యూసెక్కులుగా ఉంది. 7 స్పిల్ వే గేట్ల ద్వారా 1,87,530 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,787 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.20 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 200.19 టీఎంసీలుగా నమోదైంది.

# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.. రేషన్ కార్డులు పంపిణీ

సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా కేంద్రం న్యూ రాజీవ్ కాలనీలో శనివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## నార్నూర్ బ్లాక్ కు

## జాతీయస్థాయిలో స్వర్ణ పతకం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శనివారం జరిగిన నీతి ఆయోగ్ ప్రతిపాదిత సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందుకున్నారు.నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో నార్నూర్ మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పథకాన్ని గెలుచుకుంది.ఆరోగ్య,పోషణ,వ్యవసాయం,విద్య,మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ

- చెరువులు, కుంటల పరిరక్షణపై చర్చించిన కమిషన్.
- రైతు కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం ఏర్పాటు
- సమావేశానికి హాజరుకావాలని మంత్రిని కోరిన కమిషన్
- సమగ్ర పాలసీ తోనే చెరువులు, కుంటల అభివృద్ధి: ఉత్తమ్



హైదరాబాద్,ఆగస్ట్2(సమయజ్యోతి):

రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ-అయ్యింది. ఈ భేటీ-లో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి వున్నారు. ఇప్పటి వరకు రైతు కమిషన్ చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు- రాష్ట్రంలో చెరువులు, కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై మంత్రికి కమిషన్ సూచనలు చేసింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు వెంటనే నీటి నిర్వహణ కమిటీ-లను ఏర్పాటు-చేయాలనీ చెప్పింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా నీటి సంఘాలు వున్న అంశాన్ని గుర్తుచేసింది. గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే వారని, ఐతే గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని చోట్ల కబ్జాదారులు ఆక్రమించి లే ఔట్లు- వేయడం, వాటర్ బాడీస్ కు వచ్చే క్యాచ్ మెంట్ ఏరియాల్లో భారీగా కాల్వలు దెబ్బతినడం, మాయమవడం జరిగాయని వివరించింది. ఐతే ప్రధానంగా చెరువులు కుచించుకపోవడం, గ్రౌండ్ వాటర్ లెవల్స్ పడిపోవడం జరిగిందని వివరించింది. రాష్ట్రంలో చెరువులు కాపాడుకుపడానికి సమగ్రమైన పాలసీ ఉండాలని రైతు కమిషన్ తెలిపింది. ఆ పాలసీని కమిషన్ తయారు చేయనున్నట్లు- వివరించింది. నిపుణులతో పాలసీ కి సంబంధించి ప్రసెంటేషన్ మీటింగ్ త్వరలో కమిషన్ ఏర్పాటు- చేయనున్నట్లు-.. ఆ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని కమిషన్ కోరింది. కమిషన్ ఆహ్వానం కు మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించినట్లు- కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# పుష్కలంగా నీరున్నా.. నిర్వహణ లేదు



- అందుకే రాష్ట్రాలమధ్య జల వివాదాలు
- ఏటా వృథాగా పోతున్న వేల టీఎంసీల గోదావరి నీరు
- షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే దేశం వేగంగా అభివృద్ధి
- రూ.5,233 కోట్ల రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మంగళగిరి వేదికగా పలు కార్యక్రమాలకు గడ్కరీ శ్రీకారం

అమరావతి,ఆగస్ట్2(సమయజ్యోతి):

మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అందుకే రాష్ట్రాలమధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం అని గడ్కరీ అన్నారు.ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తొలుత సభకు వచ్చిన అందరికీ తెలుగులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నమస్కారం చెప్పారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారని అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయన్నారు. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలని అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పూర్, జబల్‌పూర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం అన్నారు. అమెరికాలో ఉన్న రోడ్ల వల్లనే అమెరికా రిచ్ అయిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు వెళ్తోందన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న నేత.. ఎప్పటికీ ఆదర్శంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో షిప్పింగ్ వల్ల ఎంతో అభివృద్ధి చెందుతోంది.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏపీని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. చంద్రబాబు తను సీఎంగా దేశానికి విజన్ చూపారని.. భవిష్యత్తు పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. నాలెడ్జిని వెల్త్ గా మార్చేదే విజన్ అని.. చంద్రబాబు డెవలెప్మెంట్ విజన్ పట్ల ఆయనను అభినందించాల న్నారు. నేను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద రూ. 9వేల కోట్లు బడ్జెట్ ఉంటే రూ.12 లక్షల కోట్లు-పనులు చేశామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పోర్టు ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని.. దీంతో బస్సు, రైలు కన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే చైనాలో 8 శాతం అమెరికాలో 12 శాతం ఉందన్నారు. మనం 9 శాతం లాజిస్టిక్ కాస్టుకు వస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. దేశం రోడ్డు నెట్వర్క్ విషయంలో ఏపీలో ఎంతో వర్క్ చేశామన్నారు. ఏపీలో లక్ష కోట్ల పనులు చేశాం.. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారవుతాయన్నారు. పోలవరానికి హెలికాప్టర్ లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని చూశాం. అమెరికా సాటిలైట్ తో ఏఐ వాడి మా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాం. దేశ ఆర్థికవృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోంది. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు ఇచ్చారు.. నేను ఇంజినీర్‌ని కాదు. గోదావరి నుంచి కావేరి వరకూ నీటిని ఉపయోగించు కోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది.. నీటి వినియోగం సరిగా లేదు. నా వద్ద ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది.. వెబ్ సైట్లో వాటి వివరాలను ఉంచుతాం. ఏపీలో కూడా యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువే. యాక్సిడెంట్ విషయంలో చాలా ముందు ఉంది. ప్రతి జిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని నితిన్ గడ్కరి వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

# కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఏపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# జగన్‌కు జ్ఞానోదయం కావడం లేదు: ప్రత్తిపాటి

పల్నాడు,ఆగస్ట్2(సమయజ్యోతి):

రైతులను వేధించినందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అయినా జగన్ గుణపాఠం నేర్చుకోవడం లేదన్నారు. రెచ్చగొట్టే కార్యక్రమాలే జగన్ ఎజెండగా మారాయని అన్నారు.పల్నాడు జిల్లా యడ్లపాడులో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ' ప్రారంభం సందర్భంగా ఏర్పాటు- చేసిన ఎడ్ల ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులను ఐదేళ్లపాటు- పట్టించుకోని వారు కూడా మాట్లాడుతున్నారు. పెట్టు-బడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవాళ్లు ప్రజలకు అవసరమా? జగన్ లాంటి వ్యక్తితో రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటి-కై-నా ప్రమాదమే. ఏడాదిలో భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

తిరుమల,ఆగస్ట్2(సమయజ్యోతి):



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.

# ప్రధాని మోడీ తదితరుల పేర్లు చెప్పాలని ఒత్తడి

## మాలేగావ్ కేసులో నిర్దోషి ప్రజ్ఞా ఠాకూర్

భోపాల్,ఆగస్ట్2(సమయజ్యోతి):

మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. భాజపా సీనియర్ నాయకుడు రామ్ మాధవ్ సహా పలువురి పేర్లు చెప్పాలని వారు నాపై ఒత్తిడి తెచ్చారు. నన్ను హింసించారు. నన్ను ఆసుపత్రిలో అక్రమంగా నిర్బంధించారు. నేను గుజరాత్‌లో నివసించడం వల్ల ప్రధాని మోదీ పేరు కూడా చెప్పించాలని చూశారు. నేను అబద్ధాలు చెప్పాలని వారు ప్రయత్నించారు. అవి అబద్ధాలు కావడంతో నేను ఎవరి పేరు చెప్పలేదని ప్రజ్ఞ మీడియాతో మాట్లాడారు. మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీ-ఎస్ అధికారి మహబూబ్ ముజావ్ కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన సంగతి తెలిసిందే. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు-మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- చెప్పారు. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందితో పాటు- రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదైంది.ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాల్లేవు అని తీర్పు వెలువరించింది.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

## తన ఓటు గల్లంతయ్యిందన్న తేజస్వీ

పాట్నా,ఆగస్ట్2(సమయజ్యోతి):

బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# కోటాలో తొలిసారి అఖిల భారతీయ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ సదస్సు విజయవంతంగా నిర్వహణ

## ఒం బిర్లా ముఖ్య అతిథిగా పాల్గొని పీఆర్ ఉద్యోగులకు పూర్తి మద్దతు ప్రకటించారు

**కోటా, ఆగస్టు 2, 2025:సమయజ్యోతి**

భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా, పబ్లిక్ రిలేషన్స్ విభాగం ఆధ్వర్యంలో అఖిల భారతీయ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ సదస్సు శనివారం కోటా మెనాల్ రైల్వే అధికారుల క్లబ్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ గౌరవనీయ ఒం బిర్లా ముఖ్య అతిథిగా హాజరై, రైల్వే పబ్లిక్ రిలేషన్స్ క్యాడర్ కీలక పాత్రను గుర్తించి ప్రసంగించారు.“రైల్వే పీఆర్ విభాగం ప్రభుత్వం మరియు ప్రజల మధ్య నమ్మకాన్ని కలిగించే వంతెనగా పని చేస్తోంది. దీని శక్తి రైల్వే ప్రతిష్టను మరియు పారదర్శకతను పెంచుతుంది,” అని ఆయన అన్నారు. క్యాడర్ ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను రైల్వే మంత్రికి వ్యక్తిగతంగా చేరుస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో విభాగీయ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎమ్) కోటా శ్రీ అనిల్ కల్రా, తదితర గౌరవనీయ అతిథుల సమక్షంలో ఒం బిర్లా గారికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం దీపప్రజ్వలన కార్యక్రమం జరిగింది. డీఆర్‌ఎమ్ శ్రీ కల్రా స్వాగత భాషణలో పబ్లిక్ రిలేషన్స్ విభాగం అందిస్తున్న సేవలను ప్రశంసించారు .పీఆర్ సిబ్బంది బహుళ భూమికను పరిచయం చేస్తూ ఒక సంక్షిప్త వీడియో ప్రదర్శించబడింది. సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి శ్రీ కమల్ జోషి పీఆర్ క్యాడర్ యొక్క ప్రస్తుత విధానాలు, బాధ్యతలు మరియు నిర్మాణాత్మక సవాళ్లపై విశ్లేషణాత్మక ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఆ తర్వాత గౌరవ అతిథికి జ్ఞాపికను అందజేశారు. ఓపచారిక కృతజ్ఞతా స్వీకారంతో కార్యక్రమం ముగిసింది. ఉద్ఘాటన సెషన్ అనంతరం నిర్వహించిన సెమినార్‌లో దేశం నలుమూలల నుండి వచ్చిన సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ అధికారులు, పీఆర్ అధికారులు, పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్లు తమ అనుభవాలు, సూచనలు, క్యాడర్‌కు సంబంధించిన సమస్యలపై చర్చించారు. ఈ సెషన్ పీఆర్ విభాగ భవిష్యత్ దిశను నిర్ణయించడంలో కీలకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అతిరిక్త విభాగీయ రైల్వే మేనేజర్ (ఏడీఆర్‌ఎమ్) శ్రీ లలిత్ కుమార్ ధురంధర్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ సౌరభ్ జైన్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ కిశోర్ పటేల్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ లవ్ శర్మ తదితరులు, రైల్వే విభాగాల నుండి వచ్చిన ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మరియు వివిధ మీడియా ప్రముఖులు పాల్గొన్నారు.భారతీయ రైల్వే జనసంపర్క్ కర్మి కల్యాణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పీఆర్ విభాగం ఏకతను, భాగస్వామ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా, పీఆర్ క్యాడర్ సమస్యలను పాలకులకు తెలియజేయడానికి బలమైన వేదికగా నిలిచింది.










# అర్హులందరికీ రెండు మూడు నెలల్లో కొత్త పెన్షన్లు

- ఇప్పటికీ పాతవాళ్లకు పెన్షన్ పెంపు చేసి ఇస్తున్నాం
- పెన్షన్ పొందే వ్యక్తి చనిపోతే... తక్షణం నామినీకి పెన్షన్ ఇస్తాం
- ఈనెలలోనే కొత్త రేషన్ కార్డులను అందించబోతున్నాం
- గత వైసిపి ప్రభుత్వంలో నాణ్యతలేని లిక్కర్ సరఫరా
- ఫలితంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**సమయజ్యోతి : ఆగస్ట్ 2**

అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు మూడు నెలల్లో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు కొత్తవి మంజూరుచేసి అందిస్తామన్నారు. స్థానిక 40వ వార్డు, మూలగొయ్యి అవసరాలకు తగిన విధంగా చేపట్టిన నూతన డ్రైనేజీ, రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అలాగే ఆ ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అధికారులకు సూచించారు. ఈసందర్భంగా స్థానికులు తమకు పెన్షన్ రావడం లేదని చెప్పడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పందిస్తూ అర్హులందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. గత వైసిపి మాదిరిగా ఏడాదికి రూ. 250 చొప్పున కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్ అందిస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు.

అలాగే వికలాంగులకు రూ 6వేలు ఇస్తామని చెప్పి ఇస్తున్నామని, బెడ్ రిడెన్ అయితే రూ 15వేలు, డయాలసిస్ కి రూ 10వేలు ఇస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. కొత్త పెన్షన్లు ఇచ్చే లోగ పాత పెన్షన్ దారుల్లో ఎవరైనా చనిపోతే తక్షణమే నామినీకి పెన్షన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఆవిధంగా సిటీ నియోజకవర్గంలో 375మందికి పెన్షన్లు ఇవ్వడం ద్వారా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుందని ఆయన హర్షధ్వానాల మధ్య చెప్పారు. ఇలాంటి విషయాలను ప్రజలు గమనించాలన్నారు. గత ఐదేళ్లలో అర్హత గల కొత్తవారికి ఒక్కరికైనా పెన్షన్లు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించగా లేదని జనం నుంచి సమాధానం వచ్చింది. తన భర్త రెండేళ్ల క్రితం లివర్ పాడైపోయి చనిపోతే, అతడికి ఇచ్చే పెన్షన్ తనకు రాయండి బాబూ అని తిరిగినా తనకు పెన్షన్ ఇవ్వ లేదని ఒక మహిళ ప్రస్తావించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ వచ్చిందని ఆమె ఆనందంతో చెప్పారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో లిక్కర్ తాగేవాళ్ళు ఉన్నారని కానీ ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే లివర్ వ్యాధి బారిన ఎందుకు పడ్డారో గమనించాలని ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత వైసిపి ప్రభుత్వం డబ్బుకి కక్కుర్తి పడి నాణ్యతలేని లిక్కర్ సరఫరా చేయడం వలన అది తగినవాళ్లు లివర్ వ్యాధుల బారిన పడ్డారని, ఇందులో కొందరు చనిపోయారని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో గత ప్రభుత్వం చెలగాటమాడి ఆడవాళ్ళ పుస్తులు తాకట్టు పెట్టడమే కాదు, తెంచారని ఆయన అన్నారు. అయితే ఇప్పుడు ఆ సమస్య తీరిందన్నారు. కూటమి ప్రభుత్వంలో నాణ్యమైన లిక్కర్ సరఫరా అవుతోందన్నారు. మద్యం మీద సంపాదించాలని వైసిపి ప్రభుత్వం చూస్తే, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం చూస్తోందని అన్నారు. ఈనెలలోనే కొత్త రేషన్ కార్డులు కూడా అందించబోతున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. కార్డులు ఇచ్చిన వెంటనే కొత్త పెన్షన్లు కూడా ఇస్తామని గర్వంగా చెబుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీను, బుడ్డిగ రవి, బుడ్డిగ గోపాలకృష్ణ, సింహా నాగమణి, సింహా వెంకటేష్, కొల్లి నాని, దాస్యం ప్రసాద్, ఆడారి లక్ష్మీ నారాయణ, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాల వేసిన బి ఆర్ఎస్ నాయకులు

**వరంగల్ (సమయజ్యోతి ప్రతినిధి )ఆగస్టు 2**

చెన్నారావుపేట మండలంలోని అక్కల్ చెడ లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కేశ బోయిన పోతరాజు అనారోగ్యంతో మరణించగా మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్ తోటి శ్రీను ఈ కార్యక్రమంలో దోని రామచందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు.భూక్య కిషన్ మండల ప్రచార కార్యదర్శి.మండల నాయకులు ములుక సాంబయ్య కవి. మండల కార్యవర్గ సభ్యులు గట్ల కిష్టయ్య.బాదావత్ బద్రు.కృష్ణ.గొర్రెల బిక్షపతి.ముత్యం రాములు.లావుడియా దేవ్ సింగ్. నాయిని యాదగిరి.గోవిందు.శ్రీకాంత్. రాజ్ రెడ్డి.తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ అమీనాబాద్ తనిఖీ చేసిన మోడల్ స్కూల్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్.

**వరంగల్ (సమయజ్యోతి ప్రతినిధి ) ఆగస్టు 2**

చెన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ శనివారం రోజున తనిఖీ చేపట్టారు.ఇందులో భాగంగా మోడల్ స్కూల్ లో గల అన్ని ల్యాబ్ లను కెమిస్ట్రీ ల్యాబ్, బోటనీ జువాలజీ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, మ్యాథమెటిక్స్ ల్యాబ్, లాంగ్వేజ్ ల్యాబ్,లైబ్రరీ, ఒకేషనల్ కు సంబంధించిన హెల్త్ కేర్ అండ్ బ్యూటీ అండ్ వెల్నెస్ సంబంధించిన ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన బియ్యం నిల్వ ఉన్న రూమును సందర్శించారు.ఎమర్జెన్సీ మెడికల్ రూమ్, తరగతులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈరోజు హాజరైన విద్యార్థిని విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు అదేవిధంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విలువైన సలహాలను సూచనలను అందజేస్తూ రాబోయే రోజుల్లో మోడల్ స్కూల్స్ ను పటిష్టవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీదే ఉన్నందున ఇంకా బాగా కష్టపడి మంచి ఫలితాలను సాధించి విద్యార్థుల సంఖ్యను పెంచుకునేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిట్టి జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పుట్టిన గంటలోపే తల్లులు పిల్లలకు ముర్రుపాలు తాగించాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ

**నర్సాపూర్(సమయజ్యోతి ప్రతినిధి) ఆగస్ట్ 2**

– నర్సాపూర్ పుట్టిన గంట లోపే తల్లులు, పిల్లలకు ముర్రు పాలు త్రాగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ అన్నారు. శనివారం నర్సాపూర్ మండల రెడ్డిపల్లి గ్రామ సెక్టార్ పరిధిలోని మంతూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్య పోషణ దినము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పుట్టిన గంటలోపే పిల్లలందరికీ తల్లులు మర్రిపాలు తాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాల గురించి, 7 నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు అనుబంధ పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పరిశుభ్రతపై తలులకు అవగాహన కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ గ్రామ సెక్రెటరీ, హెల్త్ సూపర్వైజర్, తల్లులు పాల్గొన్నారు.



## జ్యోతిబాపూలే తెలంగాణ బి.సి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబ్ నగర్(సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)ఆగస్టు 2**

మహబూబ్ నగర్ పట్టణం లోని సారిక టౌన్ షిప్ వద్ద ఏర్పాటు చేసిన భూత్పూర్ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బి.సి.సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ విజయేందిర బోయి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, నిత్యావసర సరుకుల ను పరిశీలించారు. మెనూ బోర్డును పరిశీలించి, మెనూకు అనుగుణంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.5,10 వ తరగతి విద్యార్థినిలతో మాట్లాడారు.ఎలా చదువుతున్నారు.వసతులు ఎలా ఉన్నాయి,భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి చర్చించారు. , ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.



## ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)ఆగస్టు 2**

ఎల్ఆర్ఎస్ పూర్తి డబ్బులు చెల్లించి ప్రొసీడింగ్ కొరకు ఇరిగేషన్,రెవెన్యూ మరియు మున్సిపాల్ అధికారుల చుట్టూ చక్కర్లు కొడుతున్న బాధితులు. అన్ని సక్రమంగా ఉన్న అధికారుల చెయ్యి తడపనిచో పనులు అవ్వడం లేదు. అన్ని జిల్లా కలెక్టర్లు వీటిపై చొరవ చూపాలి. బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సర్ హుస్సేన్. ఈరోజు మహబూబ్నగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ సమస్యలను సత్వరంగా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. రాష్ట్రంలో లక్షల మంది ఎల్ఆర్ఎస్ కొరకు డబ్బులు చెల్లించి ప్రొసీడింగ్ కొరకు ఇరిగేషన్, రెవెన్యూ మరియు మున్సిపల్ కార్యాలయాల చుట్టూ చెక్కర్లు కొడుతూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ అధికారులు వెంటనే దృష్టి కేంద్రీకరించె విధంగా పై అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ప్రభుత్వానికి డబ్బులు చెల్లించిన తర్వాత కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విస్మయం చెంది లబోదిబోమంటూ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొందరు అధికారులు ఇదే అదనుగా భావించి చెయ్యి తడిపితే పనులు చక చక జరిగిపోతాయని లంచాల కొరకు కొంతమంది దళారులు ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం కూడా అందుతున్నది. కాబట్టి జిల్లా ఉన్నత అధికారులు వీటిపై దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన వారికి ప్రొసీడింగ్స్ అందేటట్లు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ కోర్ కమిటీ సభ్యులు భాను ప్రతాప్ , నిజాముద్దీన్ , మొగులయ్య, మీడియా ఇంచార్జి మేకల శ్రీనివాస్,తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## కొల్చారం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ మొయినొద్దిన్

**మెదక్ జిల్లా ప్రతినిధి / కొల్చారం( సమయజ్యోతి )( ఆగస్ట్ 02)**



కొల్చారం మండల ఎస్సైగా మొహమ్మద్ మోయినోద్దిన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. శనివారం కొల్చారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు గాని చట్ట విరుద్ధమైన పనులు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొల్చారం ఎస్సై మొయినుద్దీన్ తెలిపారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని మీకు ఏదైనా సమస్య లోస్తే నేరుగా గాని ఫోన్ ద్వారా గాని తెలుపాలని అన్నారు. ప్రజల సహకారం ఉండాలని ఎస్సై మొయినొ ద్దీన్ తెలిపారు

## నూతన ఏపీఎం తిలక్

**వరంగల్( సమయజ్యోతి ప్రతినిధి) ఆగస్టు 2**

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ,రాష్ట్ర సెర్ప్ ప్రాజెక్టు సీఈవో దివ్య దేవరాజన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బదిలీలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ సత్య శారద బదిలీల ప్రక్రియలో భాగంగా చెన్నారావుపేట మండలంలో పనిచేస్తున్న ముక్కెర ఈశ్వర్ ను గీసుకొండకు, మహబూబాబాద్ లో పనిచేస్తున్న తిలక్ కుమార్ ను చెన్నారావుపేటకు బదిలీ చేయడం జరిగింది.



# విద్యార్థులకు చదువే తరగని ఆస్తి

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)ఆగస్టు 2**

మిడ్జిల్ మండలం వస్పుల పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో ఎంపీ డీకే. అరుణ,మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల వస్పుల జడ్పీ హెచ్ ఎస్,లో రూ.27 లక్షల పీఎంశ్రీ నిధులతో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి లాంచనంగా ప్రారభించిన ఎంపీ డీకే. అరుణ కు సాధర స్వాగతం పలికిన పాఠశాల విద్యార్థులు

జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ అరుణమ్మ చేస్తున్న కృషి అభినందనీయం పార్టీ వేరైనప్పటికి అభివృద్ధి విషయంలో అరుణమ్మ చేస్తున్న సహకారం మరువలేనిది. ఇప్పటికే ఎంపీ సహకారంతో నాసొంత మండలం రాజాపూర్ లో అదనపు తరగతి గదులు పూర్తి చేసుకున్నాం.ఇవాళ వస్పూలలో రూ. 27 లక్షల పీఎం, శ్రీ నిధులతో ప్రారంభించడం సంతోషకరం ఎంపీ అరుణమ్మ సహకారంతో జడ్చర్లకు బైపాస్ తీసుకురాబోతున్నాం. ట్రాఫిక్ రద్దిని దృష్టిలో పెట్టుకొని ఇటీవల ఎంపీ అరుణమ్మ సహకారంతో కేంద్ర మంత్రి నితిన్ గగాడ్కరిని కలిసి ప్రతిపాదనలు ఇచ్చాము. పిల్లల చదువులకు పేదరికం అడ్డురాకూడదని పీఎం, కింద కేద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నాం. చదువే విద్యార్థులకు



గొప్ప ఆస్తి మి చదువులను మి నుంచి ఎవ్వరు దొంగిలించలేరు. పేద పిల్లలందరూ చక్కగా చదువు కోవాలి. విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకోవాలి ముఖ్యంగా ఆడపిల్లలను సోదరిభావంతో చూడాలి. విద్యార్థులు చదువులతో పాటు సంస్కారం నేర్చుకోవాలి.పిల్లలంతా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలి. ఈ ప్రాంతానికి మీ పాఠశాలకు మీ ఉరికి, మీ ఎంజే తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.ప్రతి వ్యక్తిలో ఒక్కో రకమైన టాలెంట్ ఉంటుంది. విద్యార్థుల్లో ఉన్న టాలెంట్ ను గుర్తించి వారిని ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలి. విద్యార్థులకు స్కూల్ లైఫ్ మళ్ళీ రాదు,ఈ అవకాశాన్ని, సమయాన్ని, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి. మేము స్కూల్ చదివే రోజుల్లో ఇన్ని సౌకర్యాలు లేవు వచ్చే ఏడాది 100% ఉత్తిర్నత సాధించాలి. వసపుల పాఠశాలకు కావాల్సిన అర్ ఓ, ప్లాంట్ ఏర్పాటు చేయిస్తాను అలాగే సగంలో మిగిలిపోయిన షెడ్ ను పూర్తి చేయిస్తాను జడ్చర్ల బైపాస్ కోసం ఇటీవల ఎమ్మెల్యేతో కలిసి కేంద్ర మంత్రి గాడ్కరి కి ప్రతి పాదనలు ఇచ్చాము.త్వరలో డీపీ అర్ చేసి బైపాస్ మంజూరు అయ్యేలా చూస్తాను మిడ్జిల్ అభివృద్ధి కి రూ. కోటి 9 లక్షల నిధులు ఇచ్చాము %శ్రీ%పెద్దాయపల్లి లో నవోదయ స్కూల్ బిల్డింగ్ కోసం స్థలం పరిశీలన చేయాలనీ ఆదేశించాను

# కాంగ్రెస్ పాదయాత్ర జనహితం కాదని...

**జన హాతం అంటూ హస్తం పై తీవ్ర విమర్శలు చేసిన వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతకు ఆనంద్... పోలీస్ వలయంలో హైవే పై జనహితం పేరుతో హై డ్రామా జనహిత పాదయాత్రలో ఒక్కరైనా సామాన్య జనం ఉన్నారా అంటూ తప్పు పట్టిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...పరిగిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హస్తం పై విసుర్లు**

**పరిగి (సమయజ్యోతి, ప్రతినిధి) ఆగష్టు 02**



కాంగ్రెస్ పాదయాత్ర జనహితం కాదని జనహత పాదయాత్ర అంటూ తీవ్ర విమర్శలు చేశారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న పదేపదే ఢిల్లీకి వెళ్లి బిజెపి నాయకులను కలుస్తున్నారనే సీఎం రేవంత్ రెడ్డికి చెక్ పెట్టేందుకే రాహుల్ గాంధీకి సన్నిహితురాలు అయిన మీనాక్షి నటరాజన్ ని ఫీల్డ్ కు దింపారని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తప్పు పట్టారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో శనివారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. విచ్చేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు సమీపిస్తుండడంతో జనహితం పేరుతో కొత్త నాటకానికి తెర లేపారు అన్నారు. జనహితం అంటే జనాల మేలుకోరి చేసే పాదయాత్ర కానీ ఏఐసీసీ వివరాలు ఇన్చార్జి

మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేపట్టిన జనహిత పాదయాత్రలో సామాన్య జనాలు ఒక్కరు కూడా లేరంటూ తప్పు పట్టారు. ఏఐసీసీ, టీపీసీసీ మధ్య సయోధ్య లేకపోవడం వల్లే తెలంగాణలో మీనాక్షి నటరాజన్ పాదయాత్రను ప్రారంభించారన్నారు. మొదట మీనాక్షి నటరాజ్యం పాదయాత్ర ఆగస్టు 8 వరకు ఉండగా 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో బీసీ బిల్లు పై జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని తనకు తెలియకుండా ఎనిమిది వరకు ఎలా షెడ్యూల్ ఖరారు చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలు పడ్డారన్నారు. మీనాక్షి నటరాజన్ పాదయాత్రను క్యాన్సల్ చేయాలనుకున్నారు. మీనాక్షి నటరాజన్ పాదయాత్రను మళ్ళీ నాలుగు వరకు కుదించారు అని తప్పు పట్టారు. ఏఐసి ఇటు పిసిసి మధ్య సయోధ్య కుదరడం లేదనడానికి ఈ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కుదింపే కారణమన్నారు. అంతేకాకుండా ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నిర్వహించిన పాదయాత్రకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఏఐసీసీ, పీసీసీ మధ్య విభేదాలు ఉన్నాయని బయటికి పోకుండా నేడో రేపు సీఎం మీనాక్షి పాదయాత్రకు హాజరవుతున్నట్లు ప్రకటించారన్నారు. అసలు హైవే రోడ్డుపై జనహిత పేరుతో పాదయాత్రకు పరిమిషన్ ఎవరు ఇచ్చారని అన్నారు. ఆనాడు వైయస్ జగన్ పాదయాత్ర చేసేందుకు పర్మిషన్ కోసం పెడితే ఆరు నెలలు పట్టిందని తెలిపారు. జనం హితం కోరి చేసే పాదయాత్రలు జనాలు ఉండే గ్రామాలు పల్లెలు వీధుల్లో తిరగాలి తప్ప ఇలా హైవే రోడ్డు ల మీద రోడ్డును బ్లాక్ చేసి ట్రాఫిక్ ని డ్రైవర్ చేసి జనహితం అంటే ఊరుకోరని జనహతం జనాలే తిరగబడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు తప్ప మీద ఏ ఒక్క బతకం కూడా సంపూర్ణంగా అమలు చేయలేకపోయారన్నారు. అమలుకు సాధ్యం కానీ 420 హామీలు ఇచ్చారని తప్పును ఒప్పుకునేందుకే ఈ పాదయాత్ర చేశారని తప్పు పట్టారు. బీసీ బిల్లుకు పుట్ట సభల్లో ఆమోదించామని సంకలు గుద్దుకుంటున్నారే తప్ప, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎనిమిది మంది ఎంపీలుగా గెలిచారు కదా క్యాబినెట్ సమావేశాలు రద్దుచేసి బీసీ బిల్లును ఆమోదించి తీసుకురావాలన్నారు. అంతేతప్ప ఢిల్లీకి పోయినాము ధర్నాలు చేసినామంటూ గొప్పలు చెప్పుకోవడం కాదన్నారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ జనహితం పేరుతో హైవే రోడ్డుపై పోలీసు వలయంలో ఆరు కిలోమీటర్ల నడుచుకుంటూ వస్తే పాదయాత్ర చేసినట్లేనా అంటూ ప్రశ్నించారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలుసుకోవాలంటే ప్రజల్లో తిరగాలని సూచించారు. అంతే తప్ప ఇలా హైవే రోడ్లు బ్లాక్ చేస్తూ జనాలను ఇబ్బంది చేస్తే జనహితం ఎలా అవుతుందని తప్పుపట్టారు. అసలు ఈ పాదయాత్ర ఎందుకోసం చేశారో వాళ్లకైనా అర్థమైందా అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ని ఎందుకు గెలిపించామన్న ఆలోచనలో ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికల సమీపిస్తుండడంతో మహాలక్ష్మి డబ్బులు పోస్ట్ ఆఫీస్ అకౌంట్లో వేస్తామని ఉట్టిగా పుకార్లు పుట్టించి మహిళలను పోస్ట్ ఆఫీస్ చుట్టూ పరుగులు పెట్టించాలంటూ తప్పు పట్టారు. ఆడపిల్ల పెళ్లికి తులం బంగారం అన్నారు. రెండు లక్షల రుణమాఫీ అన్నారు. రైతు భరోసా ఎకరాకు 15000 ఇస్తామన్నారు. రెండు పర్యాయాలు భరోసా ఎగోట్టారన్నారు. కనకచర్లపై బి ఆర్ ఎస్ నాయకులకు పై నోరు పారేసుకోవడం కాద%ా

# రైతులకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

## రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం

## వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు

ఒంగోలు,ఆగస్ట్2(సమయజ్యోతి):

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రైతు రాజుగా మారాలి. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలనేది నా ఆకాంక్ష. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పథకాలతో పేదలను గట్టెక్కించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం.. పొలాల వద్ద వినూత్నంగా ఏర్పాటు చేసిన వేదికపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల చెప్పిన సమస్యలపై స్పందించిన సీఎం.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చాం. లబ్ధిదారులు ఎక్కడుంటే .. అక్కడే పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు- ఖర్చు చేస్తుంటే.. ఏపీ రూ.32వేల కోట్లు- వెచ్చిస్తోంది. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని సీఎం వివరించారు. ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది. 2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు- చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంచి ఉద్దేశంతో



ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జాతీయ పార్టీ భాజపాతో పొత్తు పెట్టుకున్నాం అనిచంద్రబాబు ఇవరించారు. ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ తెదేపా అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నామని అన్నారు. కేంద్రంలో భాజపా నాలుగోసారి కూడా అధికారం లోకి వస్తుందని, మోడీ పనితనమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడీ హవా పెరుగుతోందన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

## దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం

## అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం

## పథకం ప్రారంభించాక రైతులతో సీఎం చంద్రబాబు ముచ్చట్లు

ఒంగోలు,ఆగస్ట్2(సమయజ్యోతి):

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు.





ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మా పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు- చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం.

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

## డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటనపై ఎఐ దిమ్మతిరిగే సమాధనం

## భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు

న్యూయార్క్,ఆగస్ట్2(సమయజ్యోతి):

ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ- వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' -జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

# బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన

## ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ

అమరావతి,ఆగస్ట్2(సమయజ్యోతి):

అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు- చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు- చెప్పారు.మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటు-డు నందమూరి బాలకృష్ణ అన్నారు.

# దోచుకున్నది దాచుకోవడానికే సింగపూర్‌కు

## చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్ టూర్

## చంద్రబాబు ఏక్ నంబర్..బేటా దస్ నంబర్

## ఈశ్వరన్‌తో బాబుకు వాణజ్య సంబంధాలు

## మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు

విశాఖపట్నం,ఆగస్ట్2(సమయజ్యోతి):




చంద్రబాబు సింగపూర్ పర్యటనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సెటైర్లు వేశారు. అక్కడికి వెళ్లి సాధించింది ఏంటో కూడా చెప్పుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారని అమర్నాథ్ అన్నారాయన. శనివారం విశాఖపట్నంలో అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారు. అక్రమంగా సంపాదించిందంతా దాచుకోవడానికి ఆయన అక్కడికి వెళ్తున్నారు. అందుకే ఆయన అక్కడికి వెళ్లి సాధించింది ఏమిటో చెప్పుకోలేకపోతున్నారు.. ఈ 15 నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించింది ఏమిటి?. సాధించింది ఏమీ లేకే వైఎస్ జగన్‌పై విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు సింగపూర్ పర్యటనపై గుడివాడ అమర్‌నాథ్ విమర్శలు గుప్పించారు. 1995 నుంచి చంద్రబాబుకు సింగపూర్‌తో సంబంధాలు ఉన్నాయని నారా లోకేశ్ అంటు-న్నారని తెలిపారు. మేం కూడా ఎప్పటు-÷-నంచో అదే చెబుతున్నామని.. సింగపూర్‌లో బాబుకు ఉన్న సంబంధాలేంటో అందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారని.. అక్రమంగా దోచుకున్నది దాచుకోవడానికే చంద్రబాబు సింగపూర్ వెళ్లారని ఆరోపించారు. అక్కడికి వెళ్లి సాధించిందేంటని నిలదీశారు. సింగపూర్‌లో ఈశ్వరన్ మీకు బిజినెస్ పార్టనర్ కాదా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగంగా చర్చించండని అన్నారు. అదానీ డేటా సెంటర్ గురించి చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ అది ఏర్పాటైంది వైఎస్సార్‌సీపీ హయాం. సముద్ర జలాలు ఉపయోగించు కోవాలని చంద్రబాబు, లోకేష్‌లకు ఎప్పుడైనా అనిపించిందా?. లోకేష్ చెబుతున్న బ్లూ ఎకానమీకి అంకురార్పణ జరిగింది కూడా వైఎస్సార్‌సీపీ హయాంలోనే. కేవలం ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ ప్రధానమైన మూడు పోర్టులను పూర్తి చేశారని అన్నారు. భూములను ఉద్యోగాలు కల్పించే నాణ్యమైన కంపెనీలకు అప్పగిస్తే ఫర్వాలేదు. కానీ, విశాఖలో విలువైన భూములను రియల్ ఎస్టేట్ కంపెనీలకు కట్టబెట్టారు. 99 పైసల చొప్పున.. రూ.1,350 కోట్ల విలువైన భూమిని అప్పన్నంగా అప్పగించారు. లులు సంస్థకు కారుచౌకగా భూములను, ఉర్సాకు 60 ఎకరాల భూమి ఇచ్చారు. ఎక్కడా పారదర్శకత లేకుండా భూములు కేటాయించారు. కంచె చేను మేసినట్లుగా ఉంది ఈ ప్రభుత్వ పరిస్థితి అని అమర్నాథ్ మండిపడ్డారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. కమల్ హాసన్‌ను మించిపోయాడని అమర్‌నాథ్ విమర్శించారు. లోక నాయకుడు కమల్ హాసన్ అయితే.. లోక మాయకుడు చంద్రబాబు, దశావతారాలు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. బాబు ఏక్ నంబర్, బేటా దస్ నంబర్ అంటూ మంత్రి లోకేశ్‌పైనా సంచలన కామెంట్లు- చేశారు. మామను వెన్నుపోటు- పొడిచి చంద్రబాబు సీఎం అయ్యారంటూ దుయ్యబట్టారు. రెండు రోజులుగా వైఎస్ జగన్, వైసీపీపై పడి చంద్రబాబు, లోకేశ్ ఏడుస్తున్నారని గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లి సాధించిందేమీ లేక.. ఇక్కడ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక జగన్‌పై పడిపోతున్నారని అన్నారు. నారా లోకేశ్ బరువు తగ్గాడు తప్ప.. బుద్ధి మాత్రం పెరగలేదని ఎద్దేవా చేశారు.

# మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి

## లేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం

## విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్

టీమ్ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్?గా ఓ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు."వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం""మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కొపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్?గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు"కెరీర్‌లోపై సీరియస్?గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్?లో ఉంది. ఇలా 1-2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్?లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18-20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్?షిప్? కోసం వదులుకోకూడదు" అని చాహల్ పేర్కొన్నాడు.అలాగే ధన శ్రీతో విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సయమంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. "డివోర్స్? తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు""చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్?తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా" అని చాహల్ చెప్పుకొచ్చాడు.



## 2025 ఆసియా కప్ లో బుమ్రా ఆడటం కష్టమే



భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేదు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు.వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

## సత్తాచాటిన భారత బౌలర్లు ఇంగ్లాండ్ 247 ఆలౌట్




, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్ధ సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు. అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.



# కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నుంచి టీమ్ఇండియా కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్.. ఆటగాడిగానూ తన ఆటతో రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో పరుగుల జాబితాలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని అధిగమించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రదర్శన అసాధారణమైనది. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేయగా.. యావరేజ్ 90గా ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఒకే మ్యాచ్‌లో అతని రికార్డు బద్దలు కొట్టిన 430 పరుగులు చేసి.. అలన్ బోర్డర్‌తో పాటు రెండు ఇన్నింగ్స్‌లలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండవ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారతదేశం తరపున కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016 రికార్డును కూడా గిల్ బద్దలు కొట్టాడు. ఒకే సిరీస్‌లో అతను నాలుగు సెంచరీలు సాధించి, సునీల్ గవాస్కర్, డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు.ఈ సిరీస్‌లో గిల్ ఫామ్ భారతదేశానికి చాలా కీలకంగా ఉంది. స్టార్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్‌తో కలిసి, విదేశాల్లో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ పార్ట్‌నర్స్‌గా నిలిచారు. గత 50 ఏళ్లలో ఏ టీమ్ఇండియా బ్యాటింగ్ పార్ట్‌నర్స్ కూడా ఈ ఘనత సాధించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో బౌలర్లు ఇబ్బంది పడుతున్నప్పటికీ గిల్ నిలకడ భారతదేశాన్ని ఆటలో నిలిపాడు. ఇప్పుడు తాజాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పరుగుల జాబితాలో విరాట్ కోహ్లీని అధిగమించాడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్.

# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.

# దూసుకుపోతున్న సైయారా మూవీ

## సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి




అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.



# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది

## కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా అలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు- ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు.ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించు కున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.

# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు



71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685